## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9666556646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, డిసెంబర్ 24, 2025 పేజీలు: 6


## ఓవర్‌లోడ్‌తో రైతులకు
# తప్పని తిప్పలు



- సమస్యకు స్పందించని అధికారులు..?
- నిర్లక్ష్యం వలన రైతుల పంటలు గట్టెక్కేనా..?
- నియంత్రిక పెట్టరు సమస్య తీర్చరు
-నూతన నియంత్రిక సాంక్షన్..? ఎక్కడ
- ఏఈ, డిఈ,ఎస్సీలకు ఎన్నో వినతులు
- ఇకనైనా రైతుల పక్షాన సహకరించండి

రామారెడ్డి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)

దేశానికి వెన్నుముక రైతు అనే నానుడి అందరూ చెప్పుకునే విషయమే అయితే ఆ వెన్నుముక కు సంబంధించిన వెనకాల ఎన్నో కష్టాలు, యాస ప్రయాసలకు, వాతావరణానికి, ఒడుదురుకులకు, ప్రక ృతికి, ఓర్చుకొని తన పంట పొలాన్ని కాపాడుకునేందుకు ఎన్నో ప్రాయాసాలు పడుతున్న రైతుకు ఇబ్బందుల వెల్లువా, ముఖ్య కారణం విద్యుత్ సమస్యతో బాధపడుతున్న, రైతుకు వెన్నంటూ ఉండి సహాయ సహకారాలు అందించాల్సిన విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం? ఓవర్ లోడ్ తో నియంత్రిక కు సంబంధించిన చిన్న చిన్న మరమ్మత్తులు,

-మిగతా 2లో..

## నూతన శాస్త్రసాంకేతిక పద్ధతులతో కేసుల
# పరిష్కారం

-ఎఫ్ఐఆర్ నుంచి చార్జ్‌షీట్ వరకూ నాణ్యత పెంచాలి

-స్టేషన్ రైటర్స్ శిక్షణ ప్రారంభించిన అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి




నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 23 (ప్రజా జ్యోతి)

ప్రస్తుత కాలానికి అనుగుణంగా మారుతున్న శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతులను వినియోగిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాల నియంత్రణకు కృషి చేయాలని, కేసుల దర్యాప్తులో కొత్తదనం తీసుకువచ్చి వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్

-మిగతా 2లో..

## ట్రాక్టర్ బోల్తా..
# యువకుడి మృతి

-మరో వ్యక్తికి తీవ్ర గాయాలు -ఐదుగురికి స్వల్ప గాయాలు



2 లో

# నిజాం షుగర్స్ మూసివేతకు 10 ఏళ్లు

## కార్మికుల బ్లాక్ డే

బోధన్ డిసెంబర్ 23(ప్రజాజ్యోతి)

ఆసియా ఖండంలోనే అతిపెద్ద నిజాం షుగర్ ఫ్యాక్టరీని 2015 డిసెంబర్ 23 న మూసివేసి నేటికి పదేళ్లు పూర్తవుతున్న సందరరేగా నిజాం షుగర్స్ కార్మికులు నల్ల బ్యాడ్జిల తో నిరసనకు దిగారు. బోధన్ ఫ్యాక్టరీ ప్రధాన గేటు ముందు ఉదయం 10 గంటల నుంచి కార్మికులు బ్లాక్ డేను నిర్వహించారు.

-మిగతా 2లో..



# నిజాం షుగర్స్ మూసివేతకు 10 ఏళ్లు





ఈ సందరరేగా యూనియన్ నాయకులు ఉపేందర్ మాట్లాడుతూ, బోధన్ తో పాటు మెదక్, మెట్పల్లి ఫ్యాక్టరీలను కూడా అప్పట్లో అకారణంగా మూసివేశారని ఆరోపించారు. గోకరాజు యాజమాన్యం, అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం నడుస్తున్న ఫ్యాక్టరీలను మూసివేశారని తెలిపారు. ఫ్యాక్టరీ మూసివేసిన నాటి నుంచి కార్మికులకు వేతనాలు గానీ, ఎలాంటి బెనిఫిట్లు గానీ ఇప్పటివరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైనా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రజావాణి, గాంధీభవన్, రాజకీయ నాయకులను పలుమార్లు కలిసినా తమ గోడు వినిపించుకోలేదని వాపోయారు. పునరుద్ధరణ కమిటీ ఆరు నెలల్లో ఫ్యాక్టరీని తెరిస్తామని హామీ ఇచ్చినా అది అమలు కాలేదన్నారు. రిటైర్ అయిన కార్మికులకు గత రెండున్నరేళ్లుగా గ్రాట్యుటీ ఇవ్వడం లేదని, కార్మికులు మ ృతి చెందినా అంత్యక్రియల ఖర్చులు కూడా చెల్లించడం లేదని తెలిపారు. యాజమాన్యం 51 శాతం, ప్రభుత్వం 49 శాతం వాటా ఉన్నా ఇద్దరూ బాధ్యత వహించడం లేదని విమర్శించారు. కార్మిక సంఘం నాయకులు రవిశంకర్ గౌడ్ మాట్లాడుతూ, నేటి రోజు కార్మికులకు చీకటి రోజుగా మిగిలిపోయిందన్నారు. అక్రమ లే%--%ఆఫ్ వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. ఫ్యాక్టరీ తెరిచే ఉద్దేశం లేకుంటే మిగిలి ఉన్న కార్మికులను ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందరరేగా సహ కార్మికుడు మాంగ్య మ ృతి పట్ల వారు సంతాపం ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికుల బకాయి వేతనాలు చెల్లించి, ఫ్యాక్టరీలను పునఃప్రారంభించి, రిటైర్ అయిన కార్మికులు మరియు మ ృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు బాలక ృష?, ఎం.శ్రీనివాస్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన శాస్త్రసాంకేతిక పద్ధతులతో కేసుల

# పరిష్కారం



అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ జి. బస్వా రెడ్డి సూచించారు.

మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాలులో నిర్వహిస్తున్న పోలీస్ స్టేషన్ రైటర్స్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా అదనపు డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే కేసుల పరిశోధన నాణ్యతను పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

ఎఫ్ఐఆర్ నమోదు నుంచి అంతిమ నివేదిక కోర్టుకు సమర్పించే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సవివరంగా అవగాహన కల్పించారు. పంచనామా తయారీ, నేరస్థుల ఒప్పుకోలు పంచనామా, స్టేట్మెంట్ల రికార్డింగ్ విధానం, దర్యాప్తులో గోప్యత పాటించాల్సిన అంశాలను వివరించారు. నూతన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నేరం%--%నేరస్థుడు%--%నేరస్థలాన్ని అనుసంధానం చేసే విషయంలో ఆధునిక టెక్నాలజీని సమర్థంగా వినియోగించాలని సూచించారు.

పాత కేసుల దర్యాప్తులో ఎదురయ్యే సమస్యలను ప్రస్తావిస్తూ, ఫోరెన్సిక్ సైన్స్ వినియోగం, చార్జ్షీట్ దాఖలు చేసే విధివిధానాలు, కోర్టుల్లో కేసులు బలంగా నిలబడేలా సాక్ష్యాధారాలు సమర్పించే పద్ధతులపై అవగాహన కల్పించారు. శిక్షణ అనంతరం తమ తమ పోలీస్ స్టేషన్లకు వెళ్లిన తర్వాత, నేర్చుకున్న అంశాలను సిబ్బందికి వివరించాలని ఆదేశించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసుల దర్యాప్తులో పరిపక్వత సాధించాలని హితవు పలికారు. సైబర్ నేరాలపై ప్రత్యేకంగా హెచ్చరిస్తూ, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలియని లింక్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని సూచించారు. అజ్ఞాత లింక్లను క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాల్లోని డబ్బు పూర్తిగా పోయే ప్రమాదం ఉందని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటేశ్వర్ రావు, టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, ట్రైనింగ్ సీటీసీ ఇన్స్పెక్టర్ వి. శివరామ్, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ట్రాక్టర్ బోల్తా..

# యువకుడి మృతి

**గాంధారి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం కాయితీ తండా గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది వ్యక్తులు ట్రాక్టర్పై కాయితీ తండా నుంచి చేద్మాల్ తండా గ్రామ శివారులో ఉన్న లక్ష్మమ్మ ఆలయానికి ఫంక్షన్ నిమిత్తం వెళుండగా ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నేరల్ గ్రామం దాటిన అనంతరం రైతు వేదిక సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్పై ప్రయాణిస్తున్న మంజ గణేష్ (15) అనే యువకుడు అక్కడికక్కడే మ ృతి చెందాడు. మరో వ్యక్తి మంజ కిషన్కు తీవ్ర రక్త గాయాలు కాగా, మిగతా ఐదుగురికి స్వల్ప రక్త గాయాలు అయ్యాయని ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



### ఓవర్లోడ్తో రైతులకు

# తప్పని తిప్పలు

ఏకంగా కాలిపోతే దానిని పంట పొలంలో నుండి బయటకు తీయడానికి వేల రూపాయలు నష్టపోతున్న రైతులు, కొన్ని రకాల మరమ్మత్తులు రైతులే చేసుకోవాలి. ముఖ్యంగా ఓవర్ లోడ్ తో బాధపడుతున్న రైతులకు కొత్త నియంత్రికాలను అందించడంలో విఫలం అని చెప్పవచ్చు. మచ్చుకకు నానా అవస్థలు పడుతున్న

రామారెడ్డి మండల కేంద్రంలో కొత్త కుంట చెరువు వెనుక భాగంలో ఉన్న ఎస్ ఎస్ 90 ట్రాన్స్ఫార్మర్ (63) ఓవర్ లోడ్ ఉన్నందున రైతులు నూతనంగా నాలుగు డీడీలు చెల్లించినారు. కొత్త నియంత్రిక (100 కె.వి ట్రాన్స్ఫార్మర్) మంజూరైన విషయం చెబుతున్నారే తప్ప నియంత్రికను బిగించడంలో రైతులకు సౌకర్యం కల్పించడం లో సమస్యలు ఎందుకో, నెలలు గడుస్తున్న కాంట్రాక్టర్ రావడం లేదనే సాకుతో కాలయాపన చేస్తున్న అధికారుల కారణంతో నెలలు తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న రైతులు, ఫలితం శూన్యం. ఈ నియంత్రికా పంట పొలాల మధ్యలో ఉన్నందున నాట్లు వేయకముందే కొత్త నియంత్రికను బిగించి రైతులకు ఆదుకోవాలని, నాట్లు వేసిన తర్వాత నియంత్రిక కాలిపోతే ఆ నియంత్రికాను బయటకు తీయడానికి రైతులు వేళల్లో వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన నియంత్రిక అమర్చాలని కోరారు రైతులు ఆవేదన చెందుతున్నారు.

## ఘనంగా రైతుదినోత్సవ వేడుకలు

**నిజామాబాద్ : డిసెంబర్, 23 (ప్రజా జ్యోతి)**



రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని పీ.యం.శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల %ఌ% జూనియర్ కళాశాల, సిరికొండ విద్యార్థులు ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు వ ృత్తివిద్య (ఒకేషనల్) కోర్సులో భాగంగా సమీప గ్రామంలోని రైతుల పొలాలను సందర్శించారు.

ఈ సందరరేగా రైతులు విద్యార్థులకు మిశ్రమ పంటల సాగు విధానాలు, పంటల ఎంపిక, దిగుబడులు, ఖర్చు%--%లాభాల వివరాలను వివరించారు. రైతులతో ప్రత్యక్షంగా మమేకమై మాట్లాడిన విద్యార్థులు, వారు ఎదుర్కొనే కష్టాలను దగ్గరగా తెలుసుకొని, భూమితో రైతుకు ఉన్న అనుబంధాన్ని హ ృదయపూర్వకంగా అనుభవించారు. పొలాల్లో ఎండలు%--%వానలు లెక్కచేయకుండా శ్రమిస్తున్న రైతులను చూసిన విద్యార్థుల మనసులు కదిలాయి. దేశానికి అన్నం పెట్టే రైతుల త్యాగం పట్ల వారికి గౌరవం, క ృతజ్ఞత భావం మరింత పెరిగింది. ఈ అనుభవం విద్యార్థుల్లో బాధ్యతా స్పృహను కూడా పెంపొందించింది. అదేవిధంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్యామా శోభన్, చెరుకుపల్లి రామన్న, కొలిపాక సాయవ్వ రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా విద్యార్థులు రైతులను తమ సందేహాలను అడిగి నివ ృత్తి చేసుకొని, రైతు దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యవసాయంపై ఆసక్తి పెరగడంతో పాటు రైతుల పట్ల గౌరవ భావన మరింత బలపడిందని వ ృత్తివిద్య ఉపాధ్యాయుడు జాడీ సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ ృత్తివిద్య కోర్సు బోధకులు జాడీ సాయి వినయ్ తో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రయోగిక జ్ఞానాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని ఈ సందరరేగా ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి పేర్కొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన నూతన సర్పంచ్

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 23**




బీబీపేట మండల కేంద్రంలో రెండవ దశ ఇందిరమ్మ ఇళ్లకు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఎదుల్ల సాధ్విక మరియు గ్రామ సెక్రెటరీ రమేష్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్ కలిసి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ సందరరేగా సర్పంచ్ ఎద్దుల సాత్విక మాట్లాడుతూ ఇద్దరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం నిర్మించు కోవాలని సకాలంలో నిర్మించుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఎదుల్ల సాధ్విక, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, మరియు వార్డు నెంబర్లు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుతారి రమేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ కుమార్, కారోబార్ సిద్ధరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లాలో బిజెపి ఖాతాలో 52 సర్పంచ్ స్థానాలు



**-బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు**



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్23(ప్రజాజ్యోతి):**
ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ 52 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు తెలిపారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని రెండు గ్రామాల సర్పంచ్ స్థానాలు బిజెపి పార్టీ మద్దతు పలికిన అభ్యర్థులు గెలుపొందారని మంగళవారం వారిని రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి తో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. బెజగం చెరువు తండా సర్పంచ్ మాలవత్ భాస్కర్ తో పాటు, మాల్ తుమ్మెద గ్రామ సర్పంచ్ పుప్పాల సాయిలుతో పాటు వార్డు సభ్యులను శాలువతో సన్మానించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మా అభివృద్ధికి సర్పంచ్ పాటుపడాలని, ఏదైనా సమస్య వస్తే పార్టీతోపాటు తాను వెన్నంటి ఉంటానని ధైర్యంగా పాలన కొనసాగించాలని సర్పంచులకు పైడి ఎల్లారెడ్డి సూచించారు. గ్రామంలో ప్రజా సేవకుడిగా ప్రజలందరి ఆత్మభిమానం పొంది సర్పంచ్ గా భాస్కర్ ను గెలిపించిన తాండ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ మోహన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు హైమరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు,నాయకులు దేవిసింగ్,గణేష్, మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి



**– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్**

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్23(ప్రజాజ్యోతి):**
నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజలతో కలిసి పనిచేసి,గ్రామా వృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నాగిరెడ్డిపేట్ మండలంలో 18 గ్రామాల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారిని శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలనలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, అహంకారానికి తావివ్వకుండా ప్రజలతో కలిసి మెలిసి పనిచేయాలని,ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందించాలని, సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాంచంద్రరెడ్డి,విఠల్ రెడ్డి,గంగారెడ్డి,ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ నూతన పాలకవర్గం





**భిక్కనూరు డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఉన్నటువంటి రోడ్డు గుంతలు భిక్కనూరుగా ఉండడంతో ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రోడ్డు మరమ్మతు పనులను ఈరోజు పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ కోడూరు సాయ గౌడ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్స్ అందరూ కలిసి గ్రామ అభివృద్ధికి తామే బాటలు వేశారు. నూతన సర్పంచ్ గా ఎన్నికైన మొదటి రోజే రైతుల పొలాలకుపనులు యాసంగి నీటిని అందించి, రెండవ రోజు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే విధంగా గ్రామంలో పరిపాలన సాగిస్తే గ్రామ రూపురేఖలు మారే రోజులు వచ్చాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## నూతన సర్పంచులకు సన్మానం....





**నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలో బెజగం చెరువు తండా, ఆత్మకూర్ గ్రామ పంచాయతీలకు సర్పంచ్ గా ఎన్నికైన భాస్కర్,ఉమన్నగారి లక్ష్మి తో పాటు వార్డు సభ్యులకు మంగళవారం నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీ ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు.ఈ సందరరేగా మనోహర్ రెడ్డి మాట్లాడుత ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషితో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ విజయ్, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గొర్రెపాటి మాధవరావు స్మారకోపన్యాస సభను విజయవంతం చేయాలి

## ఈనెల 28న మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ప్రథమ వర్ధంతి సభ

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 23 (ప్రజా జ్యోతి)**

మానవ హక్కుల వేదిక హెచ్ ఆర్ ఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు గారి ప్రథమ వర్ధంతి సందరరేగా ఈనెల 28న నిర్వహించనున్న స్మారకోపన్యాస సభను ఘనంగా విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు గడ్డం గంగులు, జిల్లా కార్యదర్శి జి. రమేష్‌లు పిలుపునిచ్చారు.

ఈ సందరరేగా మంగళవారం నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్ట వద్ద మానవ హక్కుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గొర్రెపాటి మాధవరావు స్మారకోపన్యాస సభ పోస్టర్లను ఆవిష్కరించారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు ప్రముఖులు హాజరుకానున్నారు.ఈ స్మారకోపన్యాస సభకు ముఖ్య వక్తలుగా నల్సార్ న్యాయ శాస్త్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీ క ృష? దేవరాజు పాల్గొననున్నారు. అదేవిధంగా మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు జీవన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు యం. రాజేందర్ రెడ్డి, జంపాలా చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ట్రస్టీ ఆకుల పాపయ్య, నిజామాబాద్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఆకుల రమేష్, ప్రస్తుత అధ్యక్షులు మామిళ్ల సాయిరెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు.

గొర్రెపాటి మాధవరావు గారు తన జీవితాన్ని అణిచివేతకు గురవుతున్న వర్గాల హక్కుల పరిరక్షణకే అంకితం చేశారని నాయకులు గుర్తు చేశారు.



ఎన్నో ఎన్‌కౌంటర్ హత్యలు, లాకప్ మరణాల కేసులను పరిశీలించి అవి చట్టవ్యతిరేకమని నిరూపిస్తూ కోర్టుల్లో సవాలు చేశారని తెలిపారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ఎన్‌కౌంటర్ మ ృతుల కుటుంబాలకు పరిహారం అందేలా కీలక తీర్పులు సాధించడంలో ఆయన పాత్ర విశేషమని అన్నారు. తన జీవితాంతం మానవ హక్కుల అణిచివేతకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు సాగించిన మహనీయుడిగా మాధవరావు నిలిచారని పేర్కొన్నారు.

మానవ హక్కుల సంస్కృతే మానవాళి నిజమైన అభివ ృద్ధికి పునాదని నమ్మి ఆయన పనిచేశారని, అందుకే ప్రజాస్వామ్యవాదులు, కార్మికులు, రైతులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ స్మారకోపన్యాస సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా కోశాధికారి ఆకుల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు న్యాయవాదులు మీనా సహాని, అన్వేష్, రిటైర్డ్ జడ్జి క ృష? గోపాల్ రావు, న్యాయవాదులు బాస పవన్ ప్రసాద్, సంతోష్, ఆదిత్య మధుమిత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో ఊరి వేసుకుని వ్యక్తి మృతి

## మద్యం మత్తులో భార్యతో గొడవ
## గ్రామ శివారులో విషాదాంతం
## బాలనగర్ గ్రామంలో ఘటన కేసు నమోదు చేసి విచారణ ప్రారంభం

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 23 (ప్రజా జ్యోతి)**

క్షణికావేశంలో ఊరి వేసుకుని ఓ వ్యక్తి మంగళవారం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జక్రంపల్లి మండలం బాలనగర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జక్రంపల్లి మండలంబాలనగర్ గ్రామానికి చెందిన మగేం సాయిలు (వయసు పేర్కొనలేదు) సోమవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో భార్య లక్ష్మీతో గొడవపడిన అనంతరం ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. కొంతసేపటికి కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం గాలించారు.గ్రామ శివారులోని దేవుని గుట్ట ప్రాంతంలో ఉన్న చెట్టుకు తన వద్ద ఉన్న టవల్‌తో మెడకు ఊరి వేసుకుని



మ ృతదేహంగా కనిపించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

మ ృతుడు క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు

# పాఠశాల ఆటస్థల అభివృద్ధికి విరాళం

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్23(ప్రజాజ్యోతి)**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆట స్థలం అభివ ృద్ధికి మండలంలోని కన్నారెడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పేరుపల్లి సాయిబాబా రూ.25వేలు విరాళం అందజేసినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు. ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అనువైన ఆట స్థలం లేకపోవడంతో,టిప్పర్లతో మొరం మట్టి వేయించి జెసిబి తో చదును చేయించి విద్యార్థుల కోసం ఆట స్థలాన్ని సాయిబాబా అభివ ృద్ధి చేయించినట్లు తెలిపారు. పాఠశాల ఆట స్థల అభివ ృద్ధి కోసం రూ. 25 వేలతో పనులు చేయించిన సాయి బాబాను పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్నా రెడ్డి సర్పంచ్ సాయిలు,నాయకులు దుర్గేష్, ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# ట్రాక్టర్ ప్రమాద బాధితులకు పరామర్శ

## మృతుడి అంత్యక్రియల్లో పాల్గొన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్





**గాంధారి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ గ్రామ శివారు సమీపంలో జరిగిన ట్రాక్టర్ ట్రాలీ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను కామారెడ్డిలోని మెడికవర్ ఆసుపత్రిలో గాంధారి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ తానాజీ రావు పరామర్శించారు. ఈ సందరరేగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్‌తో కలిసి ప్రమాదంలో మ ృతి చెందిన మంజ గణేష్ యువకుడి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ ఘటన పట్ల వారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# రైతు దంపతులకు సన్మానం



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):**

జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని తాండూరు గ్రామంలో రైతు దంపతులకు గ్రామ సర్పంచ్ భూమా యాదాగౌడ్ సన్మానించారు.ఈ సందరరేగా గ్రామానికి చెందిన బోనకుర్తి దేవమ్మ నారాయణ దంపతులు తమ వ్యవసాయ భూమిలో గల రాళ్లను తొలగించేందుకు యంత్రాలను వాడకుండా ప్రతినిత్యం తమ భూమిలో గల రాళ్లను మంటలతో వేడి చేసి సుత్తేతో వాటిని పగలగొట్టి తొలగిస్తుండడంతో వారిని కష్టాన్ని గుర్తించి రైతు దినోత్సవంను పురస్కరించుకొని వారు చేస్తున్న శ్రమకు గాను సన్మానించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అభిషేక్, గ్రామస్తులు నాగేశ్వర్ రెడ్డి,హన్మంత్ రెడ్డి, మధు, పోచయ్య, సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ జన్మతో మానవాళికి మార్గదర్శనం చేసిన ఏసుక్రీస్తు ఆదర్శం

## నియోజకవర్గంలోని 50 చర్చిలకు రూ.30 వేల చొప్పున ఆర్థిక సాయం క్రిస్మస్ వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 23 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో, సీసీఓసీ కమిటీ అధ్యక్షుడు కాయిత హనోక్ నేత ృత్వంలో ఏడు మండలాల పాస్టర్స్ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా ప్రభుత్వం తరపున గౌరవ అధికారి ఆర్డీవో రాజేంద్రకుమార్ నియోజకవర్గ మండలాల తహసిల్దార్ లు ఎంపీడీవో లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఏసుక్రీస్తు సాధారణంగా జన్మించి, మానవాళికి ఏ విధంగా జీవించాలో ఆదర్శంగా నిలిచిన మహానీయుడని అన్నారు. డిసెంబర్ 25న జన్మించిన ఏసుక్రీస్తు ప్రేమ, కరుణ, దయ వంటి గుణాలను ప్రపంచానికి బోధించారని చెప్పారు. “నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించు” అన్న సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించినప్పుడు దేశంలో శాంతి, సామరస్యం వెల్లివిరుస్తాయని అన్నారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని 50 చర్చిలకు రూ.30 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. ఇందులో రూ.20 వేలు పెయింటింగ్‌కు, రూ.10 వేలు లైటింగ్‌కు ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. అలాగే క్రైస్తవులకు సమాధుల కోసం ప్రభుత్వ భూమి అవసరమైతే తన ద ృష్టికి తీసుకువస్తే ఆర్డీఓ, ఎమ్మార్వోల ద్వారా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ఇందుకోసం రూ.20 వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. అన్ని మతాలను సమానంగా చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని, స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఘనత కూడా కాంగ్రెస్‌కేనని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన క్రిస్టియన్‌ల కోసం కమ్యూనిటీ హాళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే సమాధి స్థలాల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరుతున్నాయని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి, నైపుణ్యాభివ ృద్ధి కోర్సులు ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు.అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి ఎమ్మెల్యే భూపతి రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి హాయిత ఎబినేజర్, ఆర్డీఓ రాజేందర్ కుమార్, వివిధ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ధర్పల్లి సర్పంచ్ చెలిమెలి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజ్, సీనియర్ నాయకులు, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు, సీసీఓసీ కమిటీ అధ్యక్షుడు కాయిత హనోక్, సెక్రటరీ రాజ్ కుమార్, పాస్టర్లు ఏసుదాస్, ఆమోస్, చెంగల జోసెఫ్, దేవదాస్, ఫాదర్లు, క్రిస్టియన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# క్రిస్మస్ సెలబ్రేషన్‌లో క్రైస్తవుల సందడి

## రూరల్ నియోజకవర్గం నుంచీ భారీగా హాజరు కార్యక్రమ విజయానికి యూత్ కాంగ్రెస్ నేత హాయిత ఎబినేజర్ కీలక పాత్ర

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 23 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని క్రైస్తవులు ధర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ హాయిత ఎబినేజర్ కీలక పాత్ర పోషించారు. వంటల ఏర్పాట్ల నుంచి ప్రారంభించి, వేదిక నిర్వహణ, అతిథుల స్వాగతం, కార్యక్రమం పూర్తి అయ్యే వరకు అన్ని వ్యవహారాలను స్వయంగా పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకున్నారని క్రైస్తవ నాయకులు ప్రశంసించారు.ప్రభుత్వం కల్పించిన క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ముగిసేందుకు హాయిత ఎబినేజర్ క ృషి చేశారని తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాస్టర్ల ద్వారా క ృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు సజావుగా జరగడం వెనుక యువ నాయకుల క ృషి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలకు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల నాయకులు, పాస్టర్లు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా అయ్యప్ప స్వామి శోభాయాత్ర



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులు మంగళవారం శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పూలతో అందంగా అలకరించిన పల్లకిలో అయ్యప్ప స్వామి విగ్రహమును ఉంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా అయ్యప్ప మాలధారులు ఆటపాటలతో ఊరేగించారు. మహిళలు స్వాగతం పలికి పూజలు చేసారు. అనంతరం వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండపంలో అయ్యప్ప విగ్రహన్ని ఉంచి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు,మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విజయమేరి పాఠశాలలో జోయలుక్కాస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**బోధన్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని విజయమేరి పాఠశాలలో సోమవారం జోయలుక్కాస్ బ ృందం నిజామాబాద్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పాఠశాలలోని విద్యార్థులు, విద్యార్థిను ల చేత కేక్ కట్ చేయించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ బుక్స్, చాక్లెట్లు పంపిణీ చేసి వారిలో పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందరరేగా జోయలుక్కాస్ ప్రతినిధులు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు స ృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జోయలుక్కాస్ బ ృంద సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దోన్కల్  గ్రామ సర్పంచ్ గా రోహిత్ గౌడ్ ప్రమాణ స్వీకారం




**ఇందల్వాయి, డిసెంబర్23,( ప్రజా జ్యోతి న్యూస్   ):**
ఇందల్వాయి మండల కేంద్రంలోని డోన్కల్  గ్రామ సర్పంచ్ గా రోహిత్ గౌడ్ ఉప సర్పంచ్  పాలకవర్గ సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ ప్రజలు, నాయకులు, యువకులు, అధికారుల, సమక్షంలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధికి తన వంతు క ృషి చేస్తానని మురికి కాల్వ పారిశుద్ధ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక ద ృష్టి సారించి ప్రజల అభివ ృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివ ృద్ధిలో ప్రజలు సహకరించాలని వారు కోరారు. ప్రజలు తమపై నమ్మకం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఇంతవరకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా ఎఫ్ఆర్ఓ గ్రామ పంచాయతీ సెక్రెటరీ చేతుల మీదుగా ఆయన పదోన్నతి పొందుకున్న సందరరేగా రోహిత్ గౌడ్ ఎఫ్ ఆర్ ఓ కు క ృతజ్ఞతలు తెలియజేశారు  ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ఇసుక ట్రాలీ ఆటో ఢీకొని వ్యక్తి దుర్మరణం



**బోధన్ క్రైమ్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా సాలూర మండలం సాలురా క్యాంపు శివారులో సోమవారం విషాదకర రోడ్డు ప్రమాదం జరిగింది. హుంస్న గ్రామానికి చెందిన ముద్ద రాజు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, ఎదురుగా వచ్చిన ట్రాలీ ఆటో ఢీకొనడంతో అక్కడికక్కడే తీవ్రంగా గాయపడ్డాడు. ఇసుకను ఖాళీ చేసుకొని బోధన్ నుంచి సాలూర వైపు వస్తున్న ట్రాలీ ఆటో ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ముద్ద రాజును వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మ ృతి చెందినట్లు వైద్యులు ధ ృవీకరించారు. ఈ ఘటనతో మ ృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అదే సమయంలో అక్రమ



ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మైనర్లు ట్రాలీ ఆటోలు నడుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇదే నిర్లక్ష్యం నేడు ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన శిక్ష విధించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# రెంజల్ మైనార్టీ బాలికలకు ఓవరాల్ ఛాంపియన్షిప్



**రెంజల్, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):**
బోధన్ పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నిర్వహించిన మూడవ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో రెంజల్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ ను దక్కించుకొని ఔరా అనిపించారు. మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయ బ ృందం విద్యార్థులతో కలిసి బహుమతులను ప్రదర్శిస్తూ అభినందన సభను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఆర్షియ నజం,కళాశాల పిడి భాగ్యశ్రీ,పిఈటి శ్యామల,ఉపాధ్యాయ బ ృందం మరియు పాఠశాల సిబ్బంది,క్రీడా పోటీలలో ప్రతిభను చాటిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బ ృందం,సిబ్బంది,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## జాతర బ్రహ్మోత్సవాలలో ఆయా విభాగాల నిర్వహణకు నేడే బహిరంగ వేలం



**బోధన్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**
ఎడపల్లి మండలంలోని జానకంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో 2026వ సంవత్సరానికి నిర్వహించనున్న జాతర బ్రహ్మోత్సవాల సందరరేగా కొన్ని విభాగాల నిర్వహణకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గించుపల్లి వేణు తెలిపారు. ఈ మేరకు నేడు ఉదయం అనగా డిసెంబర్ 24 బుధవారం ఉదయం 10 గంటలకు దేవాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ వేలంలో కొబ్బరికాయలు, నవధాన్యములు అమ్ముకునే హక్కు, లడ్డు, పులిహోర విక్రయ హక్కు, సైకిల్ స్టాండ్, కార్ పార్కింగ్ నిర్వహణ హక్కులు వేలం ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వ్యాపారస్తులు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యేని కలిసిన సర్పంచ్ రోహిత్‌గౌడ్

**ఇందల్వాయి, డిసెంబర్ 23,( ప్రజా జ్యోతి న్యూస్   ):**
మండల కేంద్రంలోని డొంకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు రోహిత్ గౌడ్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన సందరరేగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్ ల అందరికీ గ్రామాల అభివ ృద్ధికి తన వంతు పాత్ర ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

